**Singers:** Ghantasala, LR. Eswari **Music Director:** KV. Mahadevan

---

ఆకులు పోకలు ఇవ్వద్దు ..నోరు ఎర్రగ చేయద్దు ||2||
ఆశలు నాలో రేపద్దు...నా వయసుకు అల్లరి నేర్పద్దు...పాపా..పాపా..
ఆకులు పోకలు ఇవ్వద్దు ..నోరు ఎర్రగ చేయద్దు ||2||
ఆశలు నాలో రేపద్దు...నా వయసుకు అల్లరి నేర్పద్దు... పాపా..పాపా.. మావా..పాపా...

ఊరుకొన్న నన్ను నువ్వే ఊరించావు..నే నోపలేనంతగా ఉడికించావు.. ||2||
ఊరించానా ...నిన్నుడికించానా...||2||
ఉత్తొత్తి నిందలేస్తే ఒప్పుకోనూ... నాకుడుకెక్కిందంటే నేనూరుకోనూ...పాపా...పాపా..
ఆకులు పోకలు ఇవ్వద్దు...నా నోరు ఎర్రగ చేయద్దు
ఆశలు నాలో రేపద్దు...నా వయసుకు అల్లరి నేర్పద్దు...పాపా..పాపా.. మావా..పాపా...

ఎర్రని పెదవిని పంట నొక్కకు నన్ను పెర్రివాణ్ణి చేసి నీ వెంట తిప్పకు ||2||
పంట నొక్కానా...నే వెంట తిప్పానా.. ||2||
గజ్జల గుర్రమంటి కన్నె పిల్లకు కళ్ళతోటి కళ్ళమేసి కదం తొక్కకూ...మావా...మావా..
ఆకులు పోకలు ఇవ్వద్దు...నా నోరు ఎర్రగ చేయద్దు
ఆశలు నాలో రేపద్దు...నా వయసుకు అల్లరి నేర్పద్దు...మావా...మావా... పాపా...మావా..

ముద్దు ముద్దుగా నన్ను చూసుకున్నావు వద్దు వద్దన్న నిన్ను నేనొదిలి పెట్టను ||2||
వద్దన్నానా...నన్నొదలమన్నానా..||2|| పొద్దంతా నీతోటే గడచిపోతది...
నీ ముద్దు మొగంతోనె నాకు పొద్దు పొడిచేది...పాపా..పాపా
ఆకులు పోకలు ఇవ్వద్దు...నా నోరు ఎర్రగ చేయద్దు
ఆశలు నాలో రేపద్దు...నా వయసుకు అల్లరి నేర్పద్దు...మావా...పాపా...మావా..పాపా...

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy